కథ

# షార్ట్ జిగ్రి

న గరంలోని ఒక జాతీయ బ్యాంక్. ఉదయం పదిన్నర గంటలు. రెండు క్యాష్ కౌంటర్ల ముందు కస్టమర్లు బారులు తీరి టోకెన్లు పట్టుకుని నిలుచున్నారు. క్యాబిన్స్‌లో కూర్చున్న యువతులు చలాకీగా డబ్బులు లెక్కబెడుతూ టోకెన్లు తీసుకుని కస్టమర్స్‌కందిస్తున్నారు.

''ఎక్స్‌క్యూజ్ మీ.... థౌజండ్ రుపీస్ నోటుకు ఛేంజ్ కావాలి'' గరుకు కంఠం వినిపించగానే తలెత్తి చూసింది యువతి.

నలభై సంవత్సరాలుంటాయతనికి. దృఢంగా ఉన్నాడు. ట్రిమ్ చేసిన గెడ్డం, రేబాన్ గ్లాసెస్, నల్లతుమ్మ మొద్దు శరీరం... రఫ్‌గా కనిపిస్తున్నాడు.

నోటు అందుకుంది యువతి. సొరుగులో చూసింది. ''వన్ మినిట్ ప్లీజ్...ఛేంజ్ తక్కువగా ఉన్నది. బీరువాలోంచి తెస్తాను'' నవ్వుతూ లేచింది.

రెండు నిమిషాల తరువాత పది రూపాయల నోట్లు తెచ్చి లెక్కబెట్టసాగింది.

''బండిల్‌గానే ఉందిగా...ఫర్వాలేదు. ఇవ్వండి'' అన్నాడతను అసహనంగా.

''జస్ట్ మినిట్...పొరపాటున ఒకటి రెండు నోట్లు తక్కువుంటే మీకు ఇబ్బంది కదా'' నవ్వుతూనే బదులిచ్చింది యువతి. అంతలోనే ఇద్దరు బలిష్టులు వచ్చి యువకుడి పెడరెక్కలు విరిచి పట్టుకున్నారు.

''ఏయ్...వాటీజ్ దిస్? ఎవరు మీరు? దొంగలా? ''దొంగలు..దొంగలు'' అరవసాగాడు యువకుడు.

''షటప్...యూ వార్ అండర్ అరెస్టు. నేను ఇన్‌స్పెక్టర్ గోపీనాథ్‌ను'' జంతువును ఈడ్చినట్లు ఈడ్చాడతడిని.

''మేడమ్...థాంక్యూ ఫర్ యువర్ కో ఆపరేషన్. మీరు ఫోన్ చేయకపోయుంటే అతి పెద్ద దోపిడీ ముఠాను మేము పట్టుకోగలిగి ఉండే వాళ్లం కాదు'' కృతజ్ఞతగా అన్నాడు గోపీనాథ్.

''ఇట్స్ మై ప్లెజర్'' నవ్వింది యువతి.

జీప్ నేరుగా పోలీసు స్టేషన్లో ఆగింది. గోపీనాథ్ జీపు దిగి ఆ యువకుడి కాలర్ పట్టుకుని స్టేషన్ లోకి ఈడ్చుకెళ్లాడు.

''నీ పేరు?'' అడిగాడు గోపీనాథ్.

''సాంబశివరావు'' చెప్పాడతను వణుకుతూ.

''ఏం చేస్తుంటావు?''

''కూల్ డ్రింక్ షాప్ నడుపుతుంటాను''

''ఈ నోటు నీకు ఎక్కడిది?''

''ఎందుకు సార్?''

''షటప్...నన్ను ప్రశ్నలడిగితే నాలుక చీలుస్తాను. ఈ నోటు నీకెక్కడిది? ఇలాంటివింకా ఎన్నున్నాయి? ఆరు నెలల క్రితం లింగంపల్లి యస్.బి.హెచ్.లో ఇద్దరు గార్డులను షూట్ చేసి దోచుకున్న డబ్బంతా ఎక్కడ దాచావు? నీ ముఠాలో ఇంకా ఎంతమందున్నారు?'' లాఠీ ఊపుతూ ప్రశ్నల వర్షం కురిపించాడు గోపీనాథ్.

ఆ ప్రశ్నలు విని అదిరిపడ్డాడు సాంబశివరావు.

''సార్...ఈ బ్యాంకు దోపిడీ ఏంటో, ముఠా ఏంటో నాకేం తెలియవు. ఈ నోటును నాకు నిరం



ఇలపావులూరి మురళీమోహనరావు

జన్ ఇచ్చాడు.''

భోరున ఏడ్చాడతను.

''నిరంజనా? వాడెవడు? నీకెందుకిచ్చాడు?''

''నారాయణ్‌గూడాలో వాడో చిన్న గూండా. మెకానిక్ షెడ్డు నడుపుతుంటాడు. రెండు సంవత్సరాల క్రితం నా దగ్గర లక్ష రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. ఆరు మాసాల నుంచీ వడ్డీ కట్టడం లేదు. చాలాసార్లు వెళ్లి పోట్లాడాను. ఒకసారి కొట్లాట కూడా అయింది. పోయిన నెలలో ఒకసారి అకస్మాత్తుగా మా ఇంటికి వచ్చి లక్షా పాతికవేల రూపాయలు నా ముఖాన కొట్టి వెళ్లిపోయాడు. అప్పటి నుంచీ నేను వాడి ముఖం కూడా చూడలేదు. వాటిలోదే ఈ నోటు'' చెప్పాడు సాంబశివరావు.

పోలీసులు అనుమానంతో పట్టుకున్నా, రెడ్ హేండెడ్‌గా పట్టుకున్నా ఎముకల్లో సున్నం లేకుండా కొడతారని, బాడీ షేపులు మారిపోతాయని అందరిలాగే అపోహపడ్డ సాంబశివరావు గజగజ వణకసాగాడు. అతని వాలకాన్ని చూసి పోలీసు స్టేషన్‌కు రావడం అతని జన్మలో ఇదే తొలిసారి అయి ఉంటుందని అంచనా వేశాడు అనుభవజ్ఞుడైన గోపీనాథ్. అలా అనుకున్న తరువాత అతని ముఖంలో కొంత శాంతం ప్రవేశించింది.

''ఆ లక్షా పాతికవేలు ఎక్కడున్నాయి?'' అడిగాడు.

''మొత్తం లేవుసార్... చిన్న చిన్న మొత్తాలలో నేను చాలామందికి అప్పులిస్తుంటాను. ఆ విధంగా ఓ యాభై వేలు పదిమందికి అప్పులిచ్చాను. రెండు వారాల క్రితం నేను మా కుటుంబంతో ఉత్తర దేశ యాత్రకు వెళ్లొచ్చాను. బస్సులు, రైళ్లు, ఆటోలు, టాక్సీలు, హోటళ్లకు దాదాపు పాతిక వేలు ఖర్చయ్యాయి. మరో పదిహేనువేలు సిటీలోనే చిల్లర మల్లర ఖర్చులకు పోయాయి. మరో పాతికవేలు ఇంట్లో ఉంటాయి. ఇది దొంగ సొమ్మని నాకు తెలియదుసార్. ఏమాత్రం తెలిసినా షిర్డీ, కాశీ లాంటి పుణ్యక్షేత్రాల్లో ఈ సొమ్మును ఖర్చు చేస్తానా?'' బావురుమన్నాడు సాంబశివరావు.

''నిరంజన్ నీకెలా పరిచయం?''

''నాలుగైదు సంవత్సరాల క్రితం నారాయణగూడా మీది నుంచి వెళ్తుంటే స్కూటరు ట్రబులిచ్చింది. దగ్గరలో అతనికి షెడ్డు కనిపిస్తే వెళ్లాను. రెండు నిమిషాల్లో రిపేరు చేశాడు. అలా అతనితో రెండు మూడుసార్లు స్కూటర్ సర్వీసింగ్ చేయించుకున్నాను. ఆ చనువుతో అప్పుడప్పుడు చేబదులిచ్చే వాడిని. అతని పర్సనల్ లైఫ్ గురించి నాకేమీ తెలియదు సార్.''

''నిరంజన్ ఇప్పుడు షెడ్లో ఉంటాడా?''

''ఉంటాడు సార్.''

''తెలిసో తెలియకో ఒక నేరంలో ఇరుక్కున్నావు. దోపిడీ చేయబడ్డ సొత్తును చలామణి చేయడం పెద్ద నేరం. నిన్ను అరెస్టు చేయక తప్పదు. కావాలంటే నువ్వు లాయర్ని పెట్టుకోవచ్చు. పిచ్చి వేషాలు వేయనంత వరకు బేడీలు లేకుండా స్టేషన్లో కూర్చోవచ్చు. నీ పరిస్థితి మీ వాళ్లకు ఫోన్ చేసి చెప్పు. ఇంట్లో ఉన్న దొంగసొత్తు మొత్తం తీసుకురమ్మని చెప్పు'' టెలిఫోన్‌ను అందించాడు గోపీనాథ్.

''అలాగే సార్. దయచేసి నన్ను కొట్టవద్దని మీ వాళ్లకు చెప్పండి.'' దణ్ణం పెట్టాడు సాంబశివరావు.

నవ్వాడు గోపీనాథ్. ''పిచ్చివాడా...పోలీసులు సినిమాల్లో చూపించినట్లుండరు. మా పోలీసుల్లో చాలామంది పోస్ట్ గ్రాడ్యుయేట్సు ఉన్నారు. నిర్దోషుల మీద ఈగ కూడా వాలదిక్కడ'' విసవిసా బయటకు నడిచాడు.

★ ★ ★

నిరంజన్ మెకానిక్ షెడ్డు దగ్గర పోలీస్ జీపు ఆగింది. ఐదు స్కూటర్లు, బైకులు ఉన్నాయక్కడ. కొంతమంది పిల్ల మెకానిక్కులు వాటితో కుస్తీలు పడుతున్నారు. ఐదారుగురు వ్యక్తులు రేకు కుర్చీలలో కూర్చుని ఉన్నారు. బిలబిల దిగుతున్న పోలీసులను చూడగానే వారిలోని ఒక వ్యక్తి గభాల్న లేచి పారిపోయాడు.

''క్యాచ్ హిమ్'' అరిచాడు గోపీనాథ్. నలుగురు కానిస్టేబుళ్లతో పాటు తానూ వెంటపడ్డాడు. ఇటు అటు పరుగులు తీస్తున్న వాహనాలను లాఘవంగా తప్పించుకుంటూ అతను పరిగెత్తుతుంటే పోలీసు పటాలం చాలా శ్రమపడవలసి వచ్చింది. ఆ ఛేజింగ్ దృశ్యాన్ని చూసిన జనం కకావికలైపోయారు.

అలా రెండు కిలోమీటర్ల దూరం పరిగెత్తిన తరువాత ట్రాఫిక్ ఐలాండ్‌లోని ఒక హోంగార్డు ధైర్యం చేసి అతనిని పట్టుకున్నాడు. తమను ఇంతసేపు పరిగెత్తించిన అతగాడిని పట్టుకుని దవడలు వాయించాడు గోపీనాథ్.

''సార్...సార్...నిన్న లేడీ మెడలోంచి కొట్టేసిన గొలుసు గిల్టీది సార్. వంద రూపాయలు కూడా చెయ్యదు. ఇంకెప్పుడూ ఇలాంటి పనులు చేయను. వదిలెయ్యండి సార్'' లబలబలాడాడతను.

''లేడీయా? గొలుసా? గొలుసేంటి మధ్య? బ్యాంకు నుంచి కొట్టేసిన మూడు కోట్లు ఎక్కడ



## చిరంజీవి సరసన టాబు

హైదరాబాద్ అమ్మాయి టాబు బాలీవుడ్‌లో బిజీ స్టార్ అయినా కూడా తెలుగులో కొన్ని చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. వెంకటేష్, బాలకృష్ణ, నాగార్జునలతో కలిసి నటించిన టాబూ ఇన్నాళ్లకి మెగాస్టార్‌కి జోడీగా నటిస్తోంది. గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న తాజా చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఇందులో తండ్రి పాత్రకి జోడీగా టాబు నటిస్తున్నట్టు వార్తల ద్వారా తెలుస్తోంది.

దాచావురా దొంగనా...'' పెద్దగా అరిచాడు గోపీనాథ్ రొప్పుతూ.

అర్థం కానట్టు చూశాడతను. ''బ్యాంకా? మూడు కోట్లా? అదేంటి సార్? నేనంత పెద్దోడిని కాదు సార్...నేను చిన్న చిన్న దొంగతనాలు చేస్తుంటాను'' ఏడ్చాడతను.

''నువ్వు నిరంజన్‌వు కావా?'' కోపంగా అడిగాడు గోపీనాథ్.

''కాదు సార్...నా పేరు మస్తాన్'' అన్నాడతను.

''మరి మమ్మల్ని చూసి ఎందుకు పారిపోయావురా ఇడియట్?'' మళ్లీ ఒక్కటిచ్చాడు గోపీనాథ్.

''నిన్న సాయంత్రం సికింద్రాబాద్‌లో ఒకామె మెడలో గొలుసు కొట్టేశాను. నన్ను గుర్తుపట్టి పట్టుకోవడానికొచ్చారనుకుని పారిపోయాను. అది పిచ్చి గొలుసు సార్.'' జేబులోంచి సన్నగొలుసు నొకదాన్ని బయటకు తీశాడు.

గోపీనాథ్ కళ్లు ఎర్రబడ్డాయి. ''యూ బాస్టర్డ్'' అతడిని నెట్టి వేసి పెద్దమ్మెపు పరుగుతీశాడు గోపీనాథ్.

అనుకున్నదంతా అయింది. అప్పటికే అక్కడి నుంచి పరారయ్యాడు నిరంజన్.

''వాడి ఇల్లెక్కడో చూపించు'' ఓ మెకానిక్ కుర్రాడి కాలర్ పట్టుకుని ఈడ్చి జీపులో పడేశాడు గోపీనాథ్.

సవాలక్ష సందులు గొందులు తిరిగి పాత బస్తీలో ఒక మారుమూల ఇంటి ముందు ఆగింది జీపు. నులక మంచం మీద ఇద్దరు స్త్రీలు కూర్చున్నారు.

''నిరంజన్ ఎక్కడ?'' అడిగాడు గోపీనాథ్.

పోలీసులను చూడగానే వణికిపోయారు వాళ్లు.

''షె...షె...షెడ్డుకెళ్లాడు సార్'' తడబడుతూ చెప్పిందొక స్త్రీ.

''మీరు?'' అడిగాడు గోపీనాథ్.

''నేను ఆయన భార్యను. ఈమె మా అత్తమ్మ'' వృద్ధురాలిని చూపిస్తూ చెప్పింది ఆమె.

''ఎందుకు బాబూ?'' ప్రశ్నించింది వృద్ధురాలు భయంగా.

ఆమెకు సమాధానం చెప్పకుండానే ''ఈ గొలుసు నీకెక్కడిది?'' నిరంజన్ భార్య మెడలో చేంతాడులా దిట్టంగా కనిపిస్తున్న గొలుసును చూస్తూ అడిగాడు గోపీనాథ్.

''పది రోజుల క్రితం ఆయనే కొనుక్కొచ్చారు.'' చెప్పిందామె.

''మీ ఇల్లు సోదా చేయాలి. పదండి లోపలకు'' గదిమాడు గోపీనాథ్.

జరుగుతున్న దృశ్యం చూసి క్షణాల్లో వందల మంది గుమికూడారు.

''ఎందుకు?'' అడిగింది వృద్ధురాలు.

''నీ కొడుకు పెద్ద దోపిడీ దొంగ. ఆర్నెలల క్రితం లింగంపల్లి స్టేట్‌బ్యాంకులో ఇద్దరిని షూట్ చేసి మూడు కోట్ల రూపాయలు దోచుకున్నాడు. ఎక్కడున్నాడో మర్యాదగా చెప్పండి'' లాఠీ ఎత్తాడు గోపీనాథ్.

కానీ అంతలోనే ''పోలీస్ జులుం నశించాలి. పోలీస్ డౌన్ డౌన్'' అని కేకలు వినిపించాయి. ఒక గల్లీ లీడర్ ముందుకొచ్చాడు. ''ఆడవారి మీద దౌర్జన్యం ఏంటి? అతనే దొంగ అనడానికి మీ దగ్గర ఆధారాలేమున్నాయి? మీరంటే సరిపోతుందా? ఇది ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా? ఈ విషయమై ఇప్పుడే ముఖ్యమంత్రిని కలుస్తాం. అవసరమైతే ప్రధానమంత్రిని, ఇంకా అవసరమైతే రాష్ట్రపతిని కలుస్తాం. పెద్దపెద్ద వాళ్లు వేలకోట్లు మింగుతుంటే ఏమీ చేయలేరు. రాజకీయ పలుకుబడి ఉన్న బలిసిన వాళ్లు ఎవరినో ఇంటికి పిల్చి పిట్టలను కాల్చినట్లు కాల్చి పడేస్తే కేసు రాయడానికి మీకు దమ్ముండదు. పైగా వాళ్ల వంటి మీద ఈగ వాలకుండా పెద్ద పెద్ద ఆసుపత్రులలో చేర్చి పూటకో కొత్త రోగాన్ని వాళ్లకు అంటగట్టి రక్షిస్తుంటారు. పేద వాళ్లంటే అంత చులకనా? ఈ దౌర్జన్యానికి నిరసనగా నేను ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటున్నాను'' అని భుజం మీద కండువా నేలపై పరిచి కూర్చున్నాడతను.

ఇంతలో ఒక కానిస్టేబుల్ పరుగెత్తుకొచ్చి గోపీనాథ్ చెవిలో ''సార్...పాత బస్తీలో పేద స్త్రీల మీద మనం దౌర్జన్యం చేస్తున్నామని టీవీ టెన్‌లో వార్తలొస్తున్నాయి'' మెల్లగా ఊదాడు.

మొదటిసారిగా గోపీనాథ్ గుండె దడదడలాడింది. ఇంతమందిని ఎదుర్కోవడానికి తన బలగం సరిపోదని గ్రహించాడు. మంచితనంతోనే వారిని దారికి తీసుకురావాలని నిర్ణయించుకున్నాడు.

''చూడండి...అతను దొంగో, దొరో కోర్టు తేలుస్తుంది. అతను నిందితుడనడానికి మా దగ్గర అన్ని సాక్ష్యాలున్నాయి. ఆ బ్యాంకులో ఉన్నది మనలాంటి సామాన్యులు. కష్టజీవులు పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్ల కోసం దాచుకున్న సొమ్ము. ఆ సొమ్మును పోగొట్టుకున్న వారి బాధను, దుఃఖాన్ని ఒక్కసారి ఊహించుకోండి. మీరు పోగొట్టుకున్న కష్టార్జితాన్ని మీకు ఇప్పించడం మా ధర్మం. రేపు మీ ఇంట్లో దొంగలు పడి దోచుకుపోతే మా సొమ్ము మాకిప్పించమని మీరు మా దగ్గరకే రావాల్సి ఉంటుంది. మాకెందుకులే అని మేము తప్పించుకుంటే మీ పరిస్థితి ఏమిటి? మీలాంటి ఉత్తమ పౌరులు మాకు సహకరిస్తేనే మేమేదైనా చేయగలం. నిరంజన్ దొంగ అనడంలో మాకెలాంటి సందేహం లేదు. ఇవాళ కాకపోతే రేపైనా అతనిని పట్టుకోగలం. పోలీసులున్నది మీ రక్షణకేనని గుర్తుంచుకోండి. మీలో ఎవరైనా ఇద్దరు పెద్ద

## నా రూటే సెపరేటు

ఇటీవల వచ్చిన 'బ్లాక్' చిత్రంలో తన నటనకు వచ్చిన ప్రశంసలకి రాణీ ముఖర్జీ తెగ సంబరపడిపోతోంది. ఇలాంటి పాత్ర లభించడం నిజంగా నా అదృష్టం అని చెప్పుకుంటున్న రాణీ ముఖర్జీ- తన ఫ్రెండ్ షారుఖ్ ఖాన్ తీయబోయే 'ఘోస్ట్ కా దోస్త్' సినిమాలో నటించడానికి ఒప్పుకుందిట. ఇందులో అమితాబ్ కూడా ముఖ్యపాత్ర పోషిస్తున్నాడు. ఏదేమైనా పాత్రల ఎన్నికలో చాలా చూజీగా వుంటున్నాను- అని సగర్వంగా చెబుతోంది రాణీ.



మనుషులు మాతో లోపలకు రండి. మీ ముందే సోదా చేస్తాం.'' నెమ్మదిగా అన్నాడు.

గుంపులో కొంత చలనం వచ్చింది. ఇద్దరు వ్యక్తులు ముందుకొచ్చారు. వారిద్దరినీ వెంటపెట్టుకుని ఆడవాళ్లిద్దరినీ పక్కకు తోసి లోపలకెళ్లారు పోలీసులు. బీరువాలు, అలమరలు మొత్తం వెతికారు. అటకల మీద గాలించారు. గోపీనాథ్‌కు చెమటలు పట్టాయి.

ఒక మూల నున్న విడిచిన బట్టలను మొత్తం విదిలించాడు. వాటి కింద ఫ్లోరింగ్ కొంత అసహజంగా కనిపించింది. ఆ భాగంలో బండలు ఎగుడు దిగుడుగా ఉన్నాయి. లాఠీతో నేలను కొట్టాడు. చప్పుడు అదో రకంగా వినిపించింది. అక్కడ తవ్వించాడు. అక్కడో పెద్ద గుంట. గుంటలో ట్రంకుపెట్టె. పెట్టె తెరిస్తే వెయ్యి రూపాయల నోట్ల కట్టలు...పది కట్టలు. వాటిని చూడగానే గోపీనాథ్ కళ్లు మెరిశాయి.

ఆ నోట్ల కట్టలను గుంపుకు చూపించి ''ఇప్పుడేమంటారు?'' అన్నాడు.

ఆ కట్టలను చూడటంతో గుంపులో జనం చల్లగా జారుకున్నారు.

★ ★ ★

రాత్రి రెండు గంటలు. గోపీనాథ్ సెల్ మోగింది. ''సార్...నేను బాలానగర్ స్టేషన్నుంచి మాట్లాడుతున్నాను. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని మా బీట్ కానిస్టేబుళ్లు పట్టుకున్నారు. తన పేరు నిరంజన్ అని చెబుతున్నాడు. సోదా చేస్తే లక్ష రూపాయల క్యాష్ దొరికింది. అరెస్టు చేశాం. మీరు వెంటనే రాగలరా?'' వినిపించింది అవతలి నుంచి.

నిద్రమత్తు వదిలిపోయింది గోపీనాథ్‌కు. వాచీ చూశాడు. క్షణం కూడా వృథా చేయలేదు. చన్నీళ్లతో ముఖం తుడుచుకుని మోటార్ సైకిల్ స్టార్ట్ చేశాడు. రెండు నిమిషాలలో స్టేషన్ చేరుకుని మరో ఇద్దరు కానిస్టేబుళ్లను తోడు తీసుకుని పదిహేను నిమిషాలలో బాలానగర్ స్టేషన్ చేరాడు.

చేతులకు సంకెళ్లతో తలవంచుకుని కూర్చున్నాడు. ముప్పై సంవత్సరాల యువకుడు. జేబులో ఫోటో తీసి చూశాడు. సందేహం లేదు. ఇతడే నిరంజన్.

ఐదు నిమిషాలలో ఫార్మాలిటీస్ అన్నీ పూర్తి చేశాడు. అక్కడి పోలీసులకు థాంక్స్ చెప్పి నిందితుడిని స్వాధీనం చేసుకుని తన స్టేషన్‌కు తెచ్చాడు. కమిషనర్‌కు ఫోన్ చేసి చెప్పాడు. అభినందించాడు కమిషనర్. తరువాత ఏసీపీకి ఫోన్ చేసి చెప్పాడు. ముందుగా తనకు చెప్పకుండా నేరుగా కమిషనర్‌కు చెప్పినందుకు మండిపడ్డాడు. రాష్ట్రంలో గగ్గోలెత్తించిన కేసులో ప్రధాన నిందితుడిని పట్టుకున్న ఈ సమయంలో ఏమీ అనలేక పళ్లు నూరుకున్నాడు ఏసీపీ.

గోపీనాథ్ అలా చేయడానికి కారణం ఉంది. ఏసీపీ కాండక్ట్ మంచిది కాదు. సెటిల్మెంట్లు చేయడంలో ఘనాపాఠీగా పేరుంది ఆయనకు. నిందితుడిని ఆయనకప్పగిస్తే ఈ విషయం మసిపూసి మారేడుకాయ చేయగలడు. తన ఆరుమాసాల శ్రమ వృథా అవుతుంది. అందుకే ముందుగా సిటీ పోలీస్ చీఫ్‌కు తెలియజేశాడు.

★ ★ ★

ఇంటరాగేషన్ ఛేంబర్.

''ఆ డబ్బు ఎక్కడ దాచావు?'' గర్జించాడు గోపీనాథ్.

''చెప్పను'' అన్నాడు నిరంజన్.


మరుక్షణం అతడి చెంపలు ఛెళ్లుమన్నాయి.

''మర్యాదగా నిజం చెప్పు. లేకపోతే తోలు వలుస్తాను. నీ ముఠాలో ఇంకా ఎవరెవరున్నారు?''

''నా నీడను కూడా నేను నమ్మను. నేనొక్కడినే చేశాను.''

''డబ్బంతా ఎక్కడ దాచావు?''

''అది నేను చెప్పను. నేరం చేశానని ఒప్పుకుంటున్నాను. ఆర్నెలలు కష్టపడి ప్లాన్ చేసి దోచుకుంది దేనికి? ఎక్కడ దాచానో చెప్పడానికి కాదు. నన్ను కోర్టుకప్పగించండి. లాయర్ని కూడా పెట్టుకోను. నేరం ఒప్పుకుంటాను. నేను నేరం చేశాననడానికి ఋజువు మీ దగ్గరున్న నోట్లకట్టలే. నాకు శిక్ష పడటానికి ఆ సాక్ష్యం చాలు. శిక్ష అనుభవిస్తాను. ఆ తరువాత డబ్బెక్కడ దాచానో చెప్పవలసిన అవసరం ఉండదు. మహా వేస్తే ఏడేళ్లు జైలు. అంతేగా?''



ఆ నిర్లక్ష్యపు జవాబుకు రగిలిపోయింది గోపీనాథ్‌కు. సైగ చేశాడు. అంతే...లాఠీలు విరిగిపోయాయి. ''వామ్మో...వామ్మో'' అని కేకలు పెడుతున్నాడు తప్ప నిజం చెప్పడం లేదు నిరంజన్.

థర్డ్ డిగ్రీ పద్ధతులన్నీ ప్రయోగించారు. రెండు గంటలు నానా హింసలు పెట్టినా గుట్టు విప్పలేదు నిరంజన్.

''సార్...మరో దెబ్బ కొడితే ఛస్తాడు. లాకప్ డెత్ అవుతుంది'' నిరంజన్ పరిస్థితి చూసి వణుకుతూ అన్నాడు కానిస్టేబుళ్లు.

## గొడవలేం లేవు!

**కరిష్మా కపూర్, కరీనా కపూర్‌లతో అమీషా పటేల్‌కి గొడవలున్నాయని- వీరి మధ్య కోల్డ్‌వార్ నడుస్తోందనే కామెంట్లకి జవాబుగా అన్నట్టు ఈమధ్య అమీషా మాట్లాడుతూ- అసలు మామధ్య ఎలాంటి గొడవలూ లేవు. స్కూల్ డేస్ నుంచి మేం మంచి ఫ్రెండ్స్‌మి. గొడవలే గనక వుంటే నేను కరిష్మాతో 'మేరే జీవన్ సాథీ' సినిమాలో కలిసి ఎలా నటిస్తాను చెప్పండి. ఇవన్నీ కావాలనే పనికట్టుకుని గిట్టనివాళ్లు చేస్తున్న ప్రచారం మాత్రమే- అని కొట్టిపారేసింది.**

తన సర్వీస్‌లో ఏనాడూ ఏ నిందితుని పట్లా ఇంత క్రూరంగా ప్రవర్తించలేదు గోపీనాథ్. గత ఆరు మాసాలుగా ఏసీపీ నుంచి డీజీపీ వరకు ఈ కేసు విషయమై తన మీద ప్రయోగించిన బండబూతులు గుర్తుకొచ్చి రక్తం మరిగింది.

తెల్లవారుతూనే ఏసీపీ నుంచి కమిషనర్ వరకూ ఉన్నతాధికారులంతా వచ్చారు. మాంసం ముద్దలా పడున్న నిరంజన్‌ను చూసి నిట్టూర్చారు.

''ఎంత టార్చర్ చేసినా నేరం తానే చేశానంటాడు తప్ప దొంగిలించిన డబ్బెక్కడ దాచాడో చెప్పడం లేదు'' వివరంగా చెప్పాడు గోపీనాథ్.

''ఇంతగా టార్చర్ ఎందుకు చేశావు? నిందితుడి చేత నిజం చెప్పించడానికి నీకు మరో మార్గమే దొరకలేదా? ఈడిని వెంటనే నా ఆఫీసుకు ట్రాన్స్‌ఫర్ చెయ్యి. నీ ఇంటరాగేషన్లో వీడు ప్రాణాలతో బయటప

డతాడని నాకు నమ్మకం లేదు'' ఎగిరి పడ్డాడు ఏసీపీ.

ఏసీపీ ఆంతర్యాన్ని గ్రహించాడు గోపీనాథ్. నిందితుడిని ఏసీపీకి అప్పగిస్తే కేసుకు నూకలు చెల్లినట్లే. వాటాలు మాట్లాడుకుని నిందితుడిని తప్పించవచ్చు లేదా నిజాన్ని రాబట్టిన తరువాత లోకాన్నుంచే తప్పించవచ్చు.

''సర్...వీడిని కోర్టులో హాజరుపరిచి వారం రోజులు పోలీస్ కస్టడీలోకి తీసుకుందాం. వీడిచేత ఎలాగైనా నిజం చెప్పిస్తాను'' రిక్వెస్టింగ్‌గా కమిషనర్‌ను అడిగాడు గోపీనాథ్.

''ఇప్పటికే మాగ్జిమం చేశావు. ఇంకేం చేయగలవు? మళ్లీ వాడిని తన్నావంటే వాడు చచ్చూరుకుంటాడు. అప్పుడు నువ్వు కటకటాల్లోకి వెళ్లవలసి వస్తుంది.'' అన్నాడు డీసీపీ.

''లేదు సర్. ఈ పద్ధతిలో ఫిజికల్ టార్చర్ ఉండదు. నా ప్రయోగం ఫలిస్తే ఇంటరాగేషన్ విధానంలో ఇది సరికొత్త సంచలనానికి నాంది పలుకుతుంది.'' అన్నాడు గోపీనాథ్.

''ప్రొసీడ్'' అన్నాడు కమిషనర్.

★ ★ ★

పోలీస్ స్టేషన్లో ఒక గది. అంతా కటిక చీకటి. ''నిరంజన్! నువ్విక్కడ వారం రోజులుండాలి. ఏ పనీ చేయనవసరం లేదు. టీవీ చూస్తూ కూర్చో. కాఫీ, భోజన ఫలహారాలన్నీ నీ దగ్గరికే వస్తాయి. నువ్వేం సీరియల్స్ చూశావో మరునాడు వాటిని నాకు చెప్పాలి. దట్సాల్. మా పీసీ నీకు తోడుగా ఉంటాడు'' గోపీనాథ్ చెప్పిన మాటలు విని విస్తుపోయాడు నిరంజన్.

''ఒక్క విషయం గుర్తుంచుకో. టీవీ ముందు నుంచి తల తిప్పితే నీ తలలో తుపాకి గుండు దిగుతుంది'' అన్నాడు గోపీనాథ్. పీసీకి కొన్ని సూచనలిచ్చాడు.

ఒక ఛానెల్లో 'నీ భార్య నా ప్రియురాలు' అనే సీరియల్ వస్తుంది. సూటూ బూటూ వేసుకున్న ఇద్దరు ఖరీదైన యువకులు తమ మధ్య నిలుచున్న స్త్రీ గురించి వాదులాడుకుంటున్నారు.

''ఆమె నా భార్య'' గర్జించాడొకడు.

''అంతకు ముందే ఆమె నా ప్రియురాలు'' ఉరిమాడింకొకడు.

''ఆమె నా మనిషి. నా సొంతం. మెడలో తాళికట్టాను''

''నువ్వేంటి? ఎవడైనా మెడలోనే తాళి కడతాడు. మెడలో కట్టినదాన్నే తాళి అంటారు. అసలు నీకు తాళి అంటేనే తెలుసా? దాన్ని కట్టేది, కట్టవలసింది దేనికో తెలుసా? మనసుకు. ఆ మనసుకు నేను తాళి కట్టాను. అసలు ఎలా కట్టాలో నీకు తెలుసా?''

ఇలా సాగుతుండగా ఛానెల్ మారింది. ఏదో సీరియల్ వస్తోంది. అది లంకంత కొంప. రాత్రి పన్నెండు గంటలు. ఇస్త్రీ మడత నలగని ఖద్దరు లాల్చీ, ధోవతి, నెత్తి మీదున్న నాలుగు వెంట్రుకలకు రంగువేసి గోల్డ్‌ఫ్రేమ్ కళ్లద్దాలతో ఒక పెద్దాయన, పాతికవేల రూపాయల పట్టుచీర, నెత్తిన పన్నెండంగుళాల బన్ను, వంటిమీద పది కేజీల నగలు ధరించి ఆయన భార్య, ఫుల్ సూటు, కూలింగ్ గ్లాసెస్‌తో వారి తనయుడు ఉన్నారు.

పెద్దాయన కోపంగా ఏదో అనబోతుంటే చెంప ఛెళ్లుమనిపించింది భార్యామణి. ''అమ్మా... నాన్నను కొట్టొద్దు. నీ మాట విని నీ కోడల్ని చంపేస్తా'' బ్రతిమలాడుతున్నాడు కొడుకు.

''నోర్ముయ్...నా మాటకు ఎదురు చెబితే దేవుడినైనా కొడతా'' గర్జించింది భార్య.

నిరంజన్‌కు వణుకొచ్చింది. తక్కున ఛానెల్ మారింది. నడివయసు భార్యాభర్తలు, పోలీస్ యూనిఫాంలో నున్న ఒక యువతి, మరొక యువకుడు ఉన్నారు.

''అమ్మా...కోడల్ని కిడ్నాప్ చేయించిన నేరానికి నిన్ను అరెస్టు చేస్తున్నాను'' అన్నది యూనిఫాంలోని యువతి.

''కన్నతల్లినే అరెస్టు చేస్తావటే...నిన్ను గర్భంలో మోసినపుడు నిన్ను బయటకు రానివ్వకుండా అబార్షన్ చేయించుకున్నట్లయితే ఏం చేసేదానివి?'' అరిచింది తల్లి.

''అదంతా నాకు తెలియదు. చట్టమే నాకు ముఖ్యం. యూవారండరరెస్ట్'' సంకెళ్లు తీసింది యువతి.

''చెల్లాయ్'' అరిచాడు యువకుడు.

''మైండ్ యువర్ లాంగ్వేజ్...నేనిపుడు నీ చెల్లాయిగా రాలేదు'' గర్జించింది యువతి.

''సారీ...ఇన్‌స్పెక్టర్ రఘాన్నీ...చట్టం నీ చుట్టం అనుకోకు. నేను లాయర్ని. అర నిమిషంలో అమ్మను విడిపిస్తాను'' అన్నాడు లాయరైన యువకుడు.

నిరంజన్ చెవుల్లోంచి రక్తం కారసాగింది. ఛానెల్ మారింది. నలుగురు ఆడవాళ్లు, ఒక మగాడు ఉన్నారు. ''అమ్మా...నువ్వు వంద రకాలుగా ప్రయత్నించినా వదినెను చంపలేకపోయావు. వదినె వాడుకునే టూత్‌పేస్టులో పాయిజన్ ఇంజెక్టు చేశా. రేపు పొద్దున్నే వదిన ముఖం కడుక్కునేలోపే మటాష్'' నవ్వింది యువతి.

చాటు నుంచి ఆ సంభాషణ విన్న వదినె నవ్వుకుంటూ ''ఆ పేస్టును ఈ రాత్రికే నీ బాత్‌రూంలోకి మారుస్తానే'' స్వగతంగా అనుకుంది.

నిరంజన్ కళ్లు గిరగిర తిరిగిపోతున్నాయి. తలలో డైనమైట్లు పేలుతున్నాయి.

ఛానెల్ మారింది. రిక్షావాడికి పుట్టి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఒక స్త్రీ ఫోన్లో లాయర్‌తో మాట్లాడుతున్నది. ''నేను పెట్టుకునే కళ్లజోడు విలువ ఎంతో తెలుసా ఐదు కోట్లు. నా కళ్లజోడు విలువ చెయ్యని ఆ జగదాంబకు నాతో పోటీయా? దాన్ని సర్వనాశనం చేయాలి. అవసరమైతే అణుబాంబు తెప్పించు. మీ అసిస్టెంటును పంపండి. వెయ్యి కోట్ల రూపాయలను బ్రీఫ్‌కేస్‌లో ఉంచాను. పంపిస్తాను'' అన్నది వికటంగా.

నిరంజన్ కళ్ల వెంట రక్తం కారుతున్నది. తల తిప్పితే పోలీసు దవడలు వాయిస్తున్నాడు. మరో రెండు రోజులు గడిచాయి. నిరంజన్ నవరంధ్రాలన్నీ చెడిపోయాయి.

''నువ్వు నిజం కక్కేందాకా టీవీ చూస్తుండాల్సిందే'' అన్న గోపీనాథ్ మాటలు చెవుల్లో ప్రతిధ్వనించాయి.

''వద్దు..వద్దు..చెబుతా..నన్ను చిత్రవధ చెయ్యొద్దు. కావాలంటే వెయ్యేళ్లు జైలుశిక్ష వేయండి. ఉరితీయండి. లేదంటే ముక్కలు ముక్కలుగా నరికి ఊరగాయ పెట్టుకోండి. ఈ హింస భరించలేను'' పెద్దగా ఏడవ సాగాడు.

తలుపులు తెరుచుకున్నాయి. నవ్వుతూ గోపీనాథ్! ఆయన కాళ్లు చుట్టుకుని-''సార్...ఆ డబ్బంతా బాలానగర్‌లో ఒకచోట గొయ్యి తీసి కప్పెట్టారండి. నా చేతుల్తోనే మట్టి తీసి డబ్బు తీసి ఇస్తాను. నన్నా గుంటలో పడేసి పూడ్చేయండి'' భోరుమన్నాడు నిరంజన్.

ఏసీపీకి ఫోన్ చేశాడు గోపీనాథ్.

''ఏం డిగ్రీ ఉపయోగించావు?'' ఆత్రంగా అడిగాడు ఏసీపీ.

''ఫోర్త్ డిగ్రీ'' నవ్వి ఫోన్ పెట్టేసి బాలానగర్‌వైపు జీపు నడిపించాడు గోపీనాథ్.

☆

